పక్కాగా ఎన్నికల నియమావళి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

కారేపల్లి, మార్చి 28 : జిల్లాలో ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేస్తున్నామని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను గురువారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. అనంతరం కారేపల్లి ఠాణాకు వెళ్లి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతోపాటు స్థానిక పోలీసులు చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో పొరుగు జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనంతోపాటు నగరం నుంచి బయటకు వెళ్లే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు, ఎక్కువ మొత్తంలో బంగారు, ఇతర ఆభరణాలు ఉంటే సీజ్ చేస్తామన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ బోర్డర్ చెక్‌పోస్ట్‌లు, 8 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటలు సీసీ కెమెరాల నిఘాలో ఉంచినట్లు వివరించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీ అధికారులు, సిబ్బందికి వాహనదారులు, ప్రజలు సహకరించాలని సీపీ కోరారు.

వాహన తనిఖీలను పరిశీలిస్తున్న సీపీ సునీల్ దత్

మంచినీళ్లు మహాప్రభో..

మున్సిపాలిటీ నీళ్లు రాక వారం రోజులు..

చివరికి గ్రంథాలయంలోనూ నిరసన తెలిపిన ఉద్యోగార్థులు

ఖమ్మం, మార్చి 28: 'మంచినీళ్లు కావాలి మహాప్రభో..' అంటూ ఖాళీ బాటిళ్లతో నిరసన వ్యక్తం చేశారు ఉద్యోగార్థులు. నాగార్జున సాగర్ నుంచి నీళ్లు రాని కారణంగా ఖమ్మం నగరంలో ఇప్పటికే నీటి కొరత ఏర్పడింది. దీనిపై ఇప్పటికే ఆయా డివిజన్ల ప్రజలు రోజూ ఏదో ఒక చోట ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో గడిచిన వారం రోజులుగా మున్సిపాలిటీ నుంచి తాగునీరు సరఫరా కావడం లేదు. ఈ సమస్య తాజాగా ఉద్యోగార్థులకూ ఎదురైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడంతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఖమ్మం 25వ డివిజన్ గాంధీపార్కు గ్రంథాలయానికి అధిక సంఖ్యలో హాజరై పుస్తక పఠనం చేస్తున్నారు. గ్రంథాలయ నిర్వాహకులు క్యాన్లలో నీళ్లు పట్టి దాతలు ఇచ్చిన ఫ్రిడ్జ్‌పై పెట్టేవారు. అవి కాస్త చల్లగా అయ్యాక అక్కడి ఉద్యోగార్థులు బాటిళ్లలో పట్టుకొని తాగేవారు. వారం రోజులుగా మున్సిపాలిటీ నీళ్లు రాకపోవంతో నిర్వాహకులు నీళ్ల క్యాన్లను పెట్టడం లేదు. దీంతో గురువారం వారు తీవ్ర దాహంతో ఖాళీ బాటిళ్లతో నిరసన వ్యక్తం చేశారు.


ఖాళీ బాటిళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ల ప్రక్రియ

మే 6 వరకూ దరఖాస్తులు తీసుకుంటాం: కలెక్టర్ వీపీ:గౌతమ్

ఖమ్మం, మార్చి 28: రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ఐడీవోసీలో గురువారం నిర్వహించిన ఏఎల్ఎంటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12ని వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ నుంచి పొందిన దరఖాస్తులను పూరించి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులన్నింటినీ మే 6లోగా తీసుకుంటామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లాలు, ప్రాంతాల సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, వివిధ శాఖల అధికారులు ఎం.రాజేశ్వరి, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

అనుమతులు లేని మెడిసిన్ సీజ్

కారేపల్లి, మార్చి 28: ఎలాంటి అనుమతులు లేకుండా ఇంట్లో నిల్వ ఉంచిన అల్లోపతి మెడిసిన్‌ను ఖమ్మం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డి.దేవందర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సీజ్ చేశారు. తెలిసిన వివరాల ప్రకారం.. పోలంపల్లికి చెందిన ఈసాల రాజు తన ఇంట్లో అధిక మోతాదు కలిగిన రూ.2 లక్షల విలువైన 75 రకాల అల్లోపతి మెడిసిన్‌ను నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గురువారం సిబ్బందితో కలిసి దాడులు చేశారు. నిల్వ చేసిన మెడిసిన్ మొత్తాన్ని సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేయించారు.

'ఆర్టీసీ బాండ్ల నగదు చెల్లింపుల్లో జాప్యం తగదు'

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 28. టీఎస్ఆర్‌టీసీ బాండ్ల నగదు చెలింపుల్లో జాప్యమెందుకని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు సంస్థ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. బాండ్ల చెలింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.281 కోట్ల నగదును విడుదల చేసి 40 రోజులు అవుతున్నప్పటికీ చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అన్నారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో గురువారం జరిగిన ఆ సంఘం ఖమ్మం రీజియన్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు నగదు చెల్లింపుల విషయంలో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా ఆర్టీసీ యాజమాన్య వైఖరి ఉందని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి బాండ్ల నగదును అందించాలని కోరారు. లేదంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సంఘం నాయకులు పిల్లి రమేశ్, జగన్నాథం, బుచ్చిబాబు, గోపాలరావు, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలి'

వైరా టౌన్, మార్చి 28: వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1/70 యాక్ట్‌కు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, దీంతో గిరిజనులు తమ భూములను నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గిరిజన సంఘం నేతలు భూక్యా వీరభద్రం, బానోతు హరిచంద్ ఆరోపించారు. గురువారం వారు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి ఇటీవల ఏన్కూరు మండలానికి చెందిన పలువురు గిరిజనుల భూముల అక్రమ బదలాయింపు జరిగిందని, బాధితులకు న్యాయం చేయాలని సబ్ రిజిస్ట్రార్ కరుణను కలిసి వినతి పత్రం అందించారు. గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనులకు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన స్టాంప్ డ్యూటీని మినహాయించాలని కోరారు.

వాయిదా పడిన 'బార్' ఎన్నికల ఫలితాలు

ఖమ్మం లీగల్, మార్చి 28: ఖమ్మం బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం సజావుగా జరిగాయని, అందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నటుల ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాస రావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిలిపివేశామని, తదుపరి ఉత్తర్వుల ప్రకారం లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆ తర్వాతే ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఫ్రీడమ్ ఫైటర్స్‌కాలనీలో కట్టడాల కూల్చివేత

ఖమ్మం/రఘునాథపాలెం, మార్చి 28: కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర పరిధిలోని ఫ్రీడమ్ ఫైటర్స్‌కాలనీలోని కట్టడాలు, పునాదులను గురువారం తహసీల్దార్ సీహెచ్ స్వామి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నడుమ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు అసైన్డ్ చేసిన స్థలాలు నిరుపయోగంగా ఉండడంతోనే వాటిని స్వాధీన పరుచుకుంటున్నామని అధికారులు తెలిపారు. 1997, 2005లో ఖానాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 37లో నాటి ప్రభుత్వం 439 స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి 144 గజాల చొప్పున కేటాయించింది. నిబంధనల ప్రకారం ఆయా లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకుని ఉండాలి. కానీ 90శాతానికి పైగా లబ్ధిదారులు స్థలాలను విక్రయించడంతో కట్టడాలను కూల్చివేసి స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నామని తహసీల్దార్ తెలిపారు. ఒకే రోజు 20 బేస్‌మెంట్స్‌తోపాటు 20 కట్టడాలను కూల్చివేశామన్నారు. స్థలాలపై అభ్యంతరాలు ఉంటే లబ్ధిదారులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ పత్రాలతో తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కట్టడాలను కూల్చివేస్తున్న బుల్డోజర్

కౌన్సిలర్లకు 'సంద్ర' పరామర్శ

సత్తుపల్లి, మార్చి 28: సత్తుపల్లి మునిసిపల్ కౌన్సిలర్ చాంద్‌పాషాపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య గురువారం కౌన్సిలర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను సంద్ర తెలుసుకున్నారు. అలాగే మరో కౌన్సిలర్ జమలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి ఆమె ఇంటికి వెళ్లి సంద్ర పరామర్శించారు. తర్వాత మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుడు తడికమళ్ల ప్రకాష్‌రావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి ఆయన ఇంటికి వెళ్లి సంద్ర పరామర్శించారు. పర్యటనలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డా శంకర్‌రావు, షేక్ రఫీ, ఆయూబ్ పాషా, అమరవరపు కృష్ణారావు, వల్లభనేని పవన్, దేవరపల్లి ప్రవీణ్, గుండ్ర రఘు, అద్దంకి అనిల్, ఎండి.గఫార్, జిన్ని, మదీనాపాషా, పర్వతనేని వేణు, బెల్లంకొండ రాము ఉన్నారు.

కౌన్సిలర్ జమలమ్మను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర

సైబర్ నేరం.. దుబాయ్ కేంద్రం..

- అరబ్ దేశంలో ఉంటున్న ఇద్దరు తెలుగు వ్యక్తుల పన్నాగం
- క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులంటూ హైదరాబాద్ వ్యాపారులకు కాల్స్
- మరోవైపు ఇల్లెందు డ్వాక్రా మహిళల పేరుతో ఖమ్మంలో బ్యాంకు ఖాతాలు
- 'వాట్సప్' పోస్టులతో మహిళల ఖాతాల్లో నగదు జమ చేసిన వ్యాపారులు
- మహిళల ఖాతాల నెట్‌బ్యాంకింగ్‌తో నేరుగా దుబాయ్‌కి నిధుల మళ్లింపు
- మోసపోయిన వ్యాపారులు.. సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదులు..
- ఖాతాల వివరాల విచారణతో వెలుగులోకి వచ్చిన నేరాల మూలాలు

కొత్తగూడెం క్రైం, మార్చి 28:దుబాయ్ కేంద్రంగా సైబర్ నేరం జరిగింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన పలువురు వ్యాపారులు, భద్రాద్రి జిల్లా ఇల్లెందుకు చెందిన ఐదుగురు డ్వాక్రా మహిళ మోసపోయారు. వ్యాపారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం.. వారు బ్యాంకు ఖాతాల వివరాలపై ఆరా తీయడం వంటి ఘటన నేపథ్యంలో దుబాయ్ కేంద్రంగా సాగిన ఈ ఘటన వివరాలు వెలుగులోకి వచ్చాయి. భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు కథనం ప్రకారం.. ఖమ్మానికి చెందిన అడ్వకేట్ సుధాకర్, హైదరాబాద్‌కు చెందిన అశోక్ గుప్తా స్నేహితులు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వీరిపై హైదరాబాద్‌లో కేసులు నమోదు కావడంతో దుబాయ్ వెళ్లి అక్కడ నివాసం ఉంటున్నారు. అక్కడ మరో ప్లాన్ వేశారు. దాని ప్రకారం సుధాకర్ ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులోని తన బావమరిది కస్యా చినబాబు అలియస్ హర్షకు ఫోన్ చేశాడు. ట్రేడింగ్ చేసేందుకు ఇండియాలో ఒక బ్యాంక్ ఖాతా కావాలని అడిగాడు. అందుకు రూ.50 వేలు ఇస్తానని చెప్పాడు. అత్యాశకు పోయిన హర్ష తన భార్య ప్రియాంక పేరుతో ఓ బ్యాంకు ఖాతా తెరిచి ఇచ్చాడు. చెప్పినట్లుగా సుధాకర్ అతడికి రూ.50 వేలు పంపాడు. అనంతరం కొంతకాలానికి అశోక్‌గుప్తా కూడా హర్షకు ఫోన్ చేసి మరిన్ని బ్యాంకు ఖాతాలు కావాలని అడిగాడు. మరింత డబ్బు ఇస్తానని ఆశచూపించాడు. దీంతో హర్ష భార్య ప్రియాంక.. తన స్నేహితుడైన ఇల్లెందుకు చెందిన చైతన్యకి ఈ విషయం తెలిపింది. దీంతో చైతన్య కూడా ఇల్లెందులో తనకు తెలిసిన ఐదుగురు డ్వాక్రా మహిళలను సంప్రదించాడు. ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున రుణం ఇప్పిస్తానని, అందుకోసం ఖమ్మం గాంధీచౌక్ బ్యాంకులో ఖాతాలు తెరవాలని చెప్పాడు. ఒకరోజు వారిని ఖమ్మం తీసుకొచ్చి ఖాతాలు తెరిపించాడు. ఆ ఖాతాలకు సుధాకర్, అశోక్‌గుప్తాల ఫోన్ నెంబర్లు లింక్ చేయించాడు. అలాగే, ఆయా ఖాతాల నెంబర్లు, నెట్ బ్యాంకింగ్ వివరాలను హర్ష ద్వారా సుధాకర్, అశోక్‌గుప్తాలకు పంపించాడు. తరువాత సుధాకర్, అశోక్‌గుప్తాలు చైతన్యకు రూ.లక్ష నగదును పంపారు. దీంతో లోన్ వచ్చిందంటూ చైతన్య వెళ్లి ఒక్కో మహిళకు రూ.15 వేల చొప్పున ఇచ్చాడు. మిగిలిన రూ.25 వేలు తాను తీసుకున్నాడు.

సైబర్ మోసం వెలుగు చూసిందిలా..

అశోక్‌గుప్తా, సుధాకర్‌లు హైదరాబాద్‌లోని పలువురు వ్యాపారులతో కలిపి ఓ వాట్సప్ గ్రూపు క్రియేట్ చేశారు. క్రిప్టో కరెన్సీల వంటి బిట్ కాయిన్లలో పెట్టుబడులు పెడితే అధిక మొత్తం కలిపి ఇస్తామని నమ్మబలికారు. దీనికి కొందరు వ్యాపారులు అంగీకరించడంతో వారితో ఈ డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేయించారు. అనంతరం ఈ ఖాతాల్లోని నగదును వాళ్లు దుబాయ్‌కి బదిలీ చేసుకొని అక్కడ విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. కొంతకాలంగా బిట్‌కాయిన్ల నగుదును వ్యాపారులకు సక్రమంగా పంపడం లేదు. దీంతో తాము మోసపోయిన గుర్తించిన వ్యాపారులు.. సైబర్ క్రైమ్‌కి ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులు ఈ బ్యాంకు ఖాతాలపై ఆరా తీశారు. అవి ఇల్లెందు మహిళలవని తేలాయి. అనంతరం పోలీసుల విచారణలో చైతన్య, హర్ష, ప్రియాంక పేర్లు వెలుగు చూశాయి. దీంతో చైతన్య, హర్ష, ప్రియాంకలను భద్రాద్రి పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు.

రైతు దుర్మరణం

మధిర రూరల్, మార్చి 28: ఓ రైతును రోటవేటర్ మింగింది. మండలంలోని నిధానపురం గ్రామ రైతు అమరవాది నర్సిరెడ్డి(55) గురువారం తన మిర్చి తోటలోని ఎండిన మొక్కలను ట్రాక్టర్‌కు అమర్చిన రోటవేటర్ ద్వారా తొలగిస్తున్నాడు. అతడు ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని రూరల్ పోలీసులు పోస్ట్ మార్టం కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో కమీషన్ వ్యాపారి 'బోనగిరి' మృతి

ఖమ్మం వ్యవసాయం, మార్చి 28: కమీషన్ వ్యాపారి, దిగుమతిశాఖ సీనియర్ సభ్యుడు బోనగిరి నాగేశ్వరరావు (65) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వరక్త సంఘం బాధ్యులు మెంతుల శ్రీశైలం, జీవై నరేశ్, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ఇతర వ్యాపారులు కలిసి నగరంలోని జహీర్‌పుర కాలనీలో నాగేశ్వరరావు నివాసంలో అతడి భౌతికకాయాన్ని సందర్శించారు. దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

యువకుడి మృతి

వేంసూరు, మార్చి 28: కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కి కిందపడి ఓ యువకుడు మృతిచెందిన ఘటన అమ్మపాలెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ రైతు కొబ్బరికాయలు కోసేందుకు రేగుల నాగరాజు(23)ను పనిలో పెట్టుకున్నాడు. యువకుడు బుధవారం సా యంత్రం చెట్టు ఎక్కి కాయలు కోస్తూ ప్రమాదవశాత్తు కిందికి జారిపడ్డాడు. ఘటనలో తీవ్రగాయాల పాలైన యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెనుబల్లి, మార్చి 28: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాల పాలైన ఘటన తుమ్మలపల్లిలో జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. ఏపీలోని తిరువూరు నుంచి గురువారం ఆటో ట్రాలీ లోడ్‌తో బయల్దేరింది. వాహనం తుమ్మలపల్లి చేరుకుంటుండడగా ఎదురుగా వస్తున్న కారు అదుపు తప్పి ఢీకొట్టింది. ఘటనలో ఆటో ట్రాలీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయాణిస్తున్న ఏపీలోని గన్నవరం పట్టణానికి చెందిన గీత అన్వేష్‌కు గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికులు క్షతగాత్రులను తిరువూరులోని ప్రైవేటు ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లక్కనబోయిన విజయలక్ష్మి**, D/o : **తులామెల్ల రెడ్డెయ్య-తిరుపతమ్మ**, W/o : **లక్కనబోయిన నరసింహ స్వామి**, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 2-43/1, పల్లెవాడ గ్రామం, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్టారు-జిల్లా పరిషత్ -ఖమ్మం సత్తుపల్లి సబ్ రిజిష్టారు వారి ఇలాకా సత్తుపల్లి మండల పరిషత్, సదాశివునిపాలెం గ్రామ పంచాయితీ, సదాశివునిపాలెం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సదాశివునిపాలెం గ్రామంలో వున్న 160 చ॥గ॥ల నివేశన స్థలము మరియు అందు నిర్మించియున్న ఇ.నెం. 3-68, అసెస్మెంట్ నెం. 256 గల ఆర్.సి.సి. బిల్డింగ్, లెట్రిన్, బాత్‌రూమ్, మంచినీటి పంపు, కరెంటు సర్వీసు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 47/2024** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 29 అడుగులు, **దక్షిణం** : బయ్యా రాము గారి ఇల్లు, ఆస్తి కొలత 49.5 అడుగులు, **పడమర** : పి.వెంకయ్య గారి స్థలము, ఆస్తి కొలత 29 అడుగులు, **ఉత్తరం** : జి.నగేష్ గారి ఇల్లు, ఆస్తి కొలత 49.5 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

SALE / RENT

★కొత్తగూడెం, విద్యానగర్ కాలనీలో 2.5 Floor, బిల్డింగ్ లీజు / అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి : సెల్ : 7013934012 KMM

పేరు మార్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, సీతారామాపురం గ్రామం చెందిన **కర్రా గ్రేస్ మనోజ** W/o. సునీల్‌కుమార్ అను నేను నా యొక్క కుమార్తె పేరును ఎల్.ఐ.సి. భద్రాచలం బ్రాంచి నందు పాలసీ నెం. 687598946 ప్రకారం **కర్రా అమూల్య సునీల్ కుమార్ @ కర్రా** నిస్సీ గా ది.28 మార్చి 2024న నోటరీ లాయర్ నర్మద భద్రాచలం గారి వద్ద పేరు మార్పు కొరకు నోటరీ చేయించడం జరిగినది. పై రెండు పేర్లను ఒకే పేరుగా పరిగణించగలరని మరియు పేరు మార్పుపై ఏలాంటి ఫిర్యాదులు అందిన దానికి నేనే బాధ్యత వహిస్తానని తెలియజేయుచున్నాను.

పేరు మార్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, సీతారామాపురం గ్రామం చెందిన **కర్రా గ్రేస్ మనోజ** W/o. సునీల్‌కుమార్ అను నేను నా యొక్క కుమార్తె పేరును ఎల్.ఐ.సి. భద్రాచలం బ్రాంచి నందు పాలసీ నెం. 687263544 ప్రకారం **కర్రా అపూర్వ సునీల్ @ కర్రా బెట్సీ** గా ది.28 మార్చి 2024న నోటరీ లాయర్ నర్మద భద్రాచలం గారి వద్ద పేరు మార్పు కొరకు నోటరీ చేయించడం జరిగినది. పై రెండు పేర్లను ఒకే పేరుగా పరిగణించగలరని మరియు పేరు మార్పుపై ఏలాంటి ఫిర్యాదులు అందిన దానికి నేనే బాధ్యత వహిస్తానని తెలియజేయుచున్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

పోలింగ్ కేంద్రాల సందర్శన

మధిర రూరల్, మార్చి 28: మండలంలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆదేశాలతో ఎంఈవో వై.ప్రభాకర్ గురువారం సందర్శించారు. కనీస సదుపాయాలు ఏ మేరకు ఉన్నాయో పరిశీలించారు. పట్టణంలోని మడుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజనం భుజించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నిత్యావసరాల పంపిణీ

సత్తుపల్లి, మార్చి 28: జమాతే ఇస్లామి హింద్ సత్తుపల్లిశాఖ రంజాన్ సందర్భంగా 300 ముస్లిం కుటుంబాలకు నిత్యావసరాలు సమకూర్చింది. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు సరుకులను అందించారు.

కొత్తగూడెం డీఏవో బాబూరావుకు సన్మానం

బాబూరావు దంపతులను సన్మానిస్తున్న డీఏఈవో

కొణిజర్ల, మార్చి 28: వైరా ఏడీఏ నుంచి కొత్తగూడెం డీఏవోగా ఉద్యోగోన్నతి పొందిన వేల్పుల బాబూరావును గురువారం తనికెళ్లలోని రైతువేదికలో ఖమ్మం డీఏవో విజయనిర్మల సన్మానించారు. కార్యక్రమంలో వైరా ఏడీఏ కరుణశ్రీ, వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

ఫారెస్ట్ విజిలెన్స్ అధికారుల పర్యటన

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

సత్తుపల్లి, మార్చి 28: సత్తుపల్లి ఏరియాలోని అటవీ ప్రాంతంలో గురువారం విజిలెన్స్ డీఎఫ్‌వో రాజశేఖర్, ఎఫ్ఆర్వో నరేంద్ర, ఎఫ్ఎస్వో హుస్సేన్ పర్యటించారు. గొల్లగూడెం, చంద్రాయపాలెం, జగన్నాథపురం, భవన్నపాలెం ప్లాంటేషన్ మొక్కలను పరిశీలించి సిబ్బందికి పలు అంశాలపై సూచనలిచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట అటవీశాఖ అధికారులు స్నేహలత, శిల్ప, అరుణ, నాజర్‌బీ, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'ఆడమ్స్'

సత్తుపల్లి, మార్చి 28: సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తేళ్లూరి ఆదెయ్య (ఆడమ్స్) ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు ఎన్నికలు జరగ్గా ఆడమ్స్ తన ప్ర